విశాలాంధ్ర
ప్రకాశం బాపట్ల
బుధవారం 19 మార్చి 2025 8 పేజీలు

పోలింగ్ కేంద్రాల విభజనపై దృష్టి సారించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పోలింగ్ కేంద్రాల విభజనపై రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదని కలెక్టర్ చెప్పారు. 1,200కుపైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 6,29,578 మంది పురుష ఓటర్లు ఉండగా 6,61,756 మంది మహిళ ఓటర్లు ఉన్నారని,మిగిలిన 81 మంది ఇతర ఓటర్లు అన్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.1,100 ఓటర్లు లోపు అన్న పోలింగ్ కేంద్రాలు 1,270 ఉన్నాయన్నారు.1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ఒక వెయ్యికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటిని గుర్తించి విభజించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. అలాగే రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండరాదన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రతినెల నియోజకవర్గం,జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓటు హక్కు కొరకు జనవరి నుంచి ఇప్పటివరకు 2,399 దరఖాస్తులు రాగా, 382 పెండింగ్లో ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, సిపిఎం నాయకులు గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవికుమార్ పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం

వైఎస్ జగన్, విజయమ్మ ప్రముఖుల సంతాపం

విశాలాంధ్ర - బాపట్ల : రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ (85) ఒంగొలులోని స్వగృహంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆమె సోమవారం రాత్రి మృతి చెందారు. పిచ్చమ్మ స్వగ్రామమైన బాపట్ల జిల్లా మేదరమెట్లలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ మాజీ గౌరవాధ్యక్షురాలు జగన్ తల్లి వైఎస్ విజయమ్మ పిచ్చమ్మ పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆమెకు నలుగురు సంతానం వైవీ సుబ్బారెడ్డితో పాటు భద్రారెడ్డి, హనుమారెడ్డి కుమార్తె సచిదేవిలు ఉన్నారు. ప్రముఖులు పిచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదర్చారు. దైర్యంగా ఉండాలని సూచించారు. పిచ్చమ్మకు పార్టీలకు అతీతంగా ప్రజలు నివాళురల్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

మెరుగైన పోలీసు విధులకు డ్రోన్ కెమేరాలు దోహదం

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర - విశాలాంధ్ర : మెరుగైన పోలీసు విధులకు డ్రోన్ కెమేరాలు దోహదపడతాయని విధుల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహణకు సాధ్యపడుతుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. కురిచేడు మండలం, ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి వెంకటేశ్వర్లు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఎయిర్ 3ఎస్ డ్రోన్ కెమేరాను అందజేశారు. పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సన్‌కి జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గొట్టిపాటి రామయ్య, డి.ఏడుకొండలు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

డీఈ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు మండలం, రూరల్ ఏరియాలో విద్యుత్ సంస్థలో పనిచేసే విద్యుత్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం విద్యుత్ భవనం వద్ద ధర్నా నిర్వహించి డీఈకి వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా మీటర్ రీడర్స్ ఉద్యోగ భద్రత అలాగే స్మార్ట్ మీటర్లు వస్తున్న తరుణంలో వారి జీవనోపాధి కోల్పోతుందని జిల్లాలో నూతనంగా ఏర్పడుతున్న విద్యుత్ సంస్థలలో ఇప్పటికే పని చేసే రీడర్స్ యొక్క విద్యా అర్హతలను బట్టి ముందు ప్రాధాన్యతగా రీడర్స్ అవకాశం ఇవ్వాలని బ్యాంకుల నుండి జీతాలు ఇవ్వాలని గతంలోనే ఎస్సీని కలిసి సమస్య చెప్పడం జరిగిందన్నారు. రీ రీడర్స్ యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సరైన స్పష్టత ఇవ్వటం లేదని ఓపక్క రీ డర్స్ ఉపాధిని దెబ్బతీయం అని చెబుతూనే రైతాంగ విధానాలకి గృహ ఉపయోగాలకి చిన్న తరహా పరిశ్రమలకు ఈపాటికి కొన్ని ప్రాంతాలలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ఇదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ రీడర్స్ ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించు కోవాలని, పీస్ రేట్ 3.60 పైసలు ఇవ్వాలి గత ప్రభుత్వంలో 3.10 ఇచ్చి 50.పైసలు కాంట్రాక్టర్ దోచుకునే వారని, గతంలో ఈ విషయంపై అధికారులకు చెప్పడం జరిగిందని, కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అధికారులు మాట ఇచ్చారని ఆ మాట నిలబెట్టుకోవాలని పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని లేని పక్షాన రాబోయే రోజుల్లో సంఘాలని. రాజకీయ పార్టీలను. ఐక్యంచేసి ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. లీటర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి సిద్దయ్య, నాగార్జున రెడ్డి, హరి శ్రీహరి, విజయ్ దత్తు, కొండలు పాల్గొన్నారు.

ఢిల్లీలోని బీకేఎస్ మార్గ్‌లో పార్లమెంట్ సభ్యుల కోసం నూతనంగా నిర్మిస్తున్న భవనాలను హౌసింగ్, అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం పరిశీలించారు. మాగుంటతో పాటుగా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. - విశాలాంధ్ర, ఒంగోలు

8లో

● విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

ప్రకృతి విపత్తులు, ఆపత్కాల సమయాల్లో విద్యుత్‌శాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సచివాలయంలో ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్‌ను మాజీ విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావుతో కలిపి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు.

శక్తి యాప్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి టీం సిబ్బంది మహిళలకు శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియచేస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో, జన సమూహం ఎక్కువగా ఉండే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు, హాస్టల్స్ మరియు తదితర ప్రధాన జంక్షన్లలో విస్తృతంగా శక్తి యాప్ డౌన్లోడ్స్, రిజిస్ట్రేషన్లు చేయించారు. పోలీస్ అధికారులు మరియు శక్తి టీం సిబ్బంది మహిళలకు యాప్ ప్రాముఖ్యతను తెలియచేసి, యాప్ డౌన్ లోడ్ మరియు రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలో వివరించి, ఆపద సమయంలో ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసి ఎలా రక్షణ పొందవచ్చునో అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ఆడ/మగ, చిన్న/పెద్దా అనే వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరికి ఉపయోగకరమని ప్రజలకు తెలిపారు. మహిళల భద్రత మరియు రక్షణ కోసం శక్తి యాప్ ను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ యాప్ ను స్మార్ట్ ఫోన్ నందు డౌన్లోడ్ చేసుకోవాలని వారికి అవగాహన కల్పించి, యాప్ డౌన్ లోడ్ చేయిస్తున్నారు. ఆపదలో ఉన్న మహిళలకు శక్తి యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు.

డాక్టర్ గౌష్‌ను ఉత్తమ సామాజిక సేవకునిగా గుర్తించిన సౌత్ ఆసియా

విశాలాంధ్ర-సీఎస్‌పురం :

మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ గౌష్‌కు వరల్డ్ టాలెంట్ నెట్‌వర్క్ సంస్థ నిర్వహించిన ఇండియా ఐకాన్ 2025 అవార్డులో భాగంగా సామాజిక సేవ చేస్తున్నటువంటి సామాజిక స్ఫూర్తి కలిగిన రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్‌గౌష్‌ను ఉత్తమ సామాజిక సేవకునిగా గుర్తించి ఆ సంస్థ సౌత్ ఆసియా డైరెక్టర్ హరోడ్ జాన్ అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా గౌష్ మాట్లాడుతూ తనను గుర్తించి సౌత్ ఆసియా అవార్డు ప్రకటించడంతో వారికికృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌష్‌ను మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు అభినందించారు.

కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ

విశాలాంధ్ర-మార్కాపురం :

రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం అమరావతిలో మంత్రి సుభాష్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కార్మికులు విపరీతమైన కాలుష్యం కారణంగా క్యాన్సర్ భారిన పడుతున్నారని, కావున వారికి ప్రభుత్వం తగిన ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించాలని డాక్టర్ ఏలూరి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే క్యాన్సర్ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై కూడా మంత్రితో చర్చించారు. డాక్టర్ ఏలూరి ప్రస్తావించిన అంశాలపై మంత్రి శుభాష్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఎన్ డిఎ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం గురించి ఆలోచిస్తుందని, ముఖ్యంగా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు. తాను సూచించిన పలు సమస్యలపై స్పందించిన మంత్రి సుభాస్‌కు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-దర్శి : విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ ఏప్రిల్ 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం విద్యుత్ ఈఈ కార్యాలయం ఆవరణలో జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు రాచపూడి కరుణానిధి అధ్యక్షతన మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగిన ధర్నా కార్యక్రమంలో రమేష్ బాబుముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఏఐటీయూసీనాయకత్వం పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న మీటర్ రీడర్స్ తమ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్దధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రమేష్ బాబుఅన్నారు. మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ ప్రవేశపెట్టిన తరుణంలో మీటర్ రీడర్స్ ఉద్యోగులకు విద్యుత్తు సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని ఆయన తెలిపారు. విద్యుత్ మీటర్ లీడర్ సమస్యల పరిష్కారం కానీపక్షంలో ఏప్రియల్ 4వ తేదీన విజయవాడలో జరిగే ధర్నకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రీడర్స్‌కు ఆయన పిలుపునిచ్చారు. ఈ ధర్నాకార్యక్రమంలో జిల్లాఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతరావు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కు న్యాయం చెయ్యనిపక్షంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు మీటర్ రీడర్స్ కు మద్దతుగా ఉద్యమం చేపట్టవలసి వస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్క విద్యుత్ మీటర్ రీడర్స్ అందరూ నడుము కట్టి పోరాట పటిమను నెలకొల్పాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం దర్శి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతిపత్రం సమర్పించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ మీటర్ రీడర్స్ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మీటర్ రీడర్స్‌కి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దర్శి డివిజన్ మీటర్ రీడర్స్ కార్యదర్శి పసుపుల దత్తాత్రేయ మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లిన ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తమ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఏప్రియల్ 4 వతేదిన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం ఉద్రిక్త చేస్తామని ఆయనహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ నాయకులు సింగరకొండ శ్రీను, వి.మస్తాన్ వలి కార్ స్టాండ్ అసోసియేటిన్ నాయకులు మస్తాన్, సురేష్, నరేష్, బాలకృష్ణ, వెంకట నరసయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ ఆందోళన

విశాలాంధ్ర-మార్కాపురం : విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా విద్యుత్ మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు వస్తుండటంతో ఇప్పటి వరకు మీటర్ రీడర్స్‌గా పనిచేసిన వారి భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రంగాన్ని నమ్ముకొని రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉద్యోగాలు చేస్తున్నారని, వారందరూ ఇప్పుడు అభద్రతాభావంతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్స్ వస్తున్న తరుణంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోకుండా ఉండేందుకు విద్యుత్ సంస్థలో ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని పోరాటాలు చేపట్టగా గత సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన విద్యుత్ అడిషనల్ సెక్రటరీ మీర్ రీడర్ నాయకులతో చర్చలు జరిపారని ఆ సందర్భంగా ఆమోదించిన అంశాలను అమర్చాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు వస్తే మీటర్ రీడర్స్‌కు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని అలాగే 2019 తరువాత మీటర్ రీడర్స్‌కు ఒక్క పైసా కూడా వేతనం పెంచలేదని ఇప్పటికైనా పెంచాలని వారు డిమాండ్ చేశారు. సబ్ స్టేషన్లలో ఐపీఐ అర్హత ఉన్నవారికి సిఫ్ట్ ఆపరేటర్‌గా అలాగే వాచ్ అండ్ వార్డ్‌గా నియమించాలని, నూతనంగా ఏర్పడినటువంటి సర్కిల్ ఆఫీసుల్లో అర్హతను బట్టి కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్, వాచ్‌మెన్‌గా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంఆర్‌టీలో స్కిల్ అండ్ ఆఫ్ స్కిల్డ్ వర్కర్స్‌గా నియమించాలని ఏఐటీయూసీ నాయకులు అందె నాసరయ్య డిమాండ్ చేశారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ రామకృష్ణ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ హజరత్‌వలి, కోశాధికారి కె రమేష్, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్‌కె కాశింలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందించాలి

కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు :

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందడమే లక్ష్యంతో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా విద్యా శాఖాధికారులతో సమావేశమై జీవో 117, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించి ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. అందుకనుగుణంగా క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత విద్యా శాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో అధ్యయనం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలుపై పిల్లల తల్లితండ్రులను సంప్రదించి వారికి వివరించి తరువాత వారి అభిప్రాయాలను తెలుసుకునేలా ఎంఈఓలు గ్రామపంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న పాఠశాల కమిటీల సమావేశంలో స్కూళ్ల వివరాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించి నిర్ణయాలను లిఖితపూర్వకంగా ఆమోదం పొందే విధంగా అందరూ ఎంఈఓలు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అమలు ప్రక్రియలో మండల, క్లస్టర్ కమిటీల ఏర్పాటు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ తో సంప్రదించి, తల్లితండ్రుల అంగీకారంతో ఈ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ అమలు గురించి శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ పూర్తీ చేసేలా విద్యా శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలు ఎందుకు డ్రాప్ ఓట్ అవుతున్నారో గుర్తించి వారిని బడిలో చేర్పించేలా విద్యా శాఖాదికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ కిరణ్ కుమార్, జిల్లాలోని మండల విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో సభ్యత్వ నమోదు పెంచాలి

విశాలాంధ్ర-కొండపి : గ్రంథాలయంలో సభ్యత్వ నమోదు ను పెంచాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గ్రంథ పాలకునికి సూచించారు. స్థానిక మండల కార్యాలయ ఆవరణలో ఉన్న గ్రంథాలయాన్ని మంగళవారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొండేపిశాఖ గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి పాఠకులతో మాట్లాడారు. గ్రంథాలయ సభ్యత్వ నమోదు పెంచాలని, పాఠకుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రంథాల సెస్ బకాయిలు సంబంధిత అధికారులను కలిసి వసూలు చేయుటకు ప్రయత్నించమన్నారు. అనంతరం ఎంపీడీవో బి రామాంజనేయులుని, ఈఓఆర్ డి కలిసి డిమాండ్ లో కలెక్షన్ అయిన వాటిలో గ్రంధాలయ సెస్సు కు జమ చేయాలని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర -కొండపి : కొండపి మండలంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంది పంట వేసిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వాలని మంగళవారం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపిలో తెలిపారు. కంది పంట వేసిన రైతులకు బయట సరైన మార్కెట్ లేనందువలన వెంటనే మార్క్ ఫెడ్ రంగంలోకి దిగి కందుల కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొండపి మండలంలో ప్రధానంగా పశ్చిమ ప్రాంతాలైన పెదకండ్లగుంట , కోయవారిపాలెం, చౌటపాలెం, పెట్లూరు తదితర గ్రామాల్లో రైతులు 4058 ఎకరాల్లో కంది సాగు చేసినట్లు తెలిపారు. రైతులు బయట దళారులకు అతి తక్కువ ధరకే అమ్ముకొని మోసపోయే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో 90శాతం పైగా కంది నూర్పిల్లు జరిగాయని తెలిపారు.

22లోపు కుట్టు మిషన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో బీసీ, ఈడబ్ల్యుసి, ఈ బి సి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య క్షత్రియ, బ్రాహ్మణ కులాలకు చెందిన 18 నుంచి 45 సంవత్సరాల లోపు మహిళలు ఈ నెల 22వ తేదీ లోపు కుట్టు మిషన్ శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఈ ఈశ్వరమ్మ తెలిపారు. సచివాలయంలో గాని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు నమోదు చేసుకోవాలన్నారు. 90 రోజులపాటు కుట్టు శిక్షణ ఉంటుందని అనంతరము కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా కులాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

21 నుంచి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీలో గల వెలుగొండ క్షేత్రంలోని వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా, తిరుణాల సందర్భంగా ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దేవస్థానం ఆవరణలో జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు జరుగుతాయని ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మండల టిడిపి నాయకుడు జవ్వాజి భాషాపతి నాయుడు తెలిపారు. మేకల వారి పల్లి రెడ్ల సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 21వ తేదీన జరిగే ఆరు పండ్ల సైజు విభాగం పోటీలకు రూ.500లు ఎంట్రీ ఫీజు 22న జరిగే న్యూ కేటగిరి ఎడ్ల సైజు విభాగం పోటీలకు రూ.700లు, సీనియర్ విభాగం ఎడ బండలాగుడు పోటీలకు ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగవ, ఐదవ, ఆరవ బహుమతులు ఉంటాయని తెలిపారు పూర్తి వివరాలకు 800 8716 521, 99 85 71 04 73 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీ ఎస్ జీఎస్ డబ్ల్యూ, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాలన్నారు. కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్ రోల్ మెంట్ కు సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్రోల్మెంట్ అనే విధానాన్ని అవలంభించాలన్నారు. నవీకరణ ప్రక్రియపై ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ఉదయ్ సంస్థ ప్రతినిధులు, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వసతి గృహాన్ని తరలించొద్దు

విశాలాంధ్ర - కనిగిరి: స్థానికంగా ఉన్న ఎస్సీ హాస్టల్‌ను ప్రభుత్వం తరలించాలని చూస్తే సహించేది లేదని దళిత, ప్రజా సంఘాల నాయకులు, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. మంగళవారం కనిగిరిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐకి ఎస్సీ హాస్టల్‌ను కనిగిరిలో ఉంచాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగా ఎస్సీ హాస్టల్ కనిగిరిలో ఉందని, గతంలో రెండు హాస్టల్స్ ఎస్సీల కొరకు ఉండేవని వాటిలో ఒకదానిని కంచర్లవారి పల్లికి గతంలోనే తరలించడం జరిగిందని నేడు ఉన్న ఒక్క హాస్టల్ని కూడా తరలించేందుకు అధికారులు చర్యల చేపట్టడం దారుణం అన్నారు. కనిగిరి ఆర్డీఓ కేంద్రం కనుక ఇక్కడ ఎస్సీల కొరకు ఒక్క హాస్టల్ కూడా లేకపోతే ఎస్సీ విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలని అన్నారు. ఎస్సీ హాస్టల్ ఇక్కడే ఉంచాలని ఎక్కడికి తరలించవద్దని మూసి వేయవద్దని ఆయన కోరారు. సరైన వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. 20 లక్షలతో మరమ్మత్తులు కూడా చేస్తూ హాస్టల్ను తరలించడం ఏమిటని ప్రశ్నించారు. . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీకటి వెంకటసుబ్బయ్య, ఏరు వారి పల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, కటికల ఆగస్టీన్, బాలబాదుర్ల, సుధాకర్, సింయాద్రి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలాపురం గ్రామంలో హత్య కేసులో నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్ద దోర్నాల మండలంలోని బొమ్మలాపురం గ్రామంలో ఇటీవల స్థల వివాదంలో పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటన కేసులో మంగళవారం ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపుతున్నట్లు మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి నాగరాజు మాట్లాడుతూ దోర్నాల మండల పరిధిలోని తూర్పు బొమ్మలాపురం గ్రామంలో భూ వివాదంలో తూర్పు బొమ్మలాపురానికి చెందిన దూదేకుల నూర్జహాన్ బి, దూదేకుల నాగూర్ వలీని వారి ఇంటి ఆవరణంలో నిద్రిస్తున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా పెట్రోల్ పోసి తగలబెట్టి ,వారిరువురి మృతికి కారకుడైన ముద్దాయి దూదేకుల ఖాసీం వలిని చిన్న దోర్నాల అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలియజేశారు. అలాగే మహిళల కోసం, మహిళల భద్రతకు శక్తి యాప్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మార్కాపురంలో శక్తి యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. ఈ యాప్ ద్వారా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తమ లోకేషన్‌ను షేర్ చేయడం ద్వారా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుంది. అక్కడి నుంచి తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించి, అవసరమైన సహాయాన్ని అందించనున్నారు.ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలో మొత్తం ఆరు శక్తి యాప్ టీములు పనిచేస్తున్నాయి మహిళల భద్రత కోసం ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన సందర్భాల్లోవినియోగించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, ఎర్రగొండపాలెం సి. ఐ. ప్రభాకర్ రావు,పెద్దదోర్నాల ఎస్ఐ వి. మహేష్, పాల్గొన్నారు.

'కిమ్స్' వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే. అగ్రహారం గ్రామంలో రామాలయం ఆవరణలో మంగళవారం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి వివిధ వ్యాధులు సంబంధించి 121 ఓపీలు వచ్చినట్లు వారు తెలియజేశారు. కంటికి సంబంధించి, ఎముకలు, కీళ్ల నరములు మరియు సాధారణ వ్యాధుల రోగులకు వివిధ టెస్టులు చేసి అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రామాంజనేయులు, హైందవి, కిరణ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ వెంకట నీలాద్రి, సర్పంచ్ చిన్న మస్తాన్ గ్రామంలో నాయకులు రోగులు పాల్గొన్నారు.

టీడీపీ నేత 'నోసం' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : టిడిపి యువనాయకులు నోస్సం సుఖేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విరాట్ నగరంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వైద్యశాలలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోస్సం నాగేంద్ర చారి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక సంఘము

"స్వల్ప వ్యవధి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన"

ఆర్.ఓ.సి.నెం.94/20205/ఇ1 తేది : 18-03-2025

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిస్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement palce) వద్ద చూడగలరు. మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధింత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య - 10	
అంచనా విలువ : రూ.41,44,762/-	
1. టెండరు బిడ్‌లు ప్రారంభపు తేది	: ది.18-03-2025 సాయంత్రం 5.00 గం॥లకు
2. టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది	: ది.21-03-2025 సాయంత్రం 4.00 గం॥లకు
3. టెండరు బిడ్‌లు స్వీకరించుట చివరి తేది	: ది.21-03-2025 సాయంత్రం 5.00 గం॥లకు

సం/- కమీషనరు
బాపట్ల పురపాలక సంఘము

గయాళు భూమికి నకిలీ ఎస్ఆర్ నంబర్..?

- 40 ఏళ్ల నుంచి భూమిని సాగు చేసుకుంటున్నాం..
- న్యాయం చేయమంటూ బాధిత రైతుల వేడుకోలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : అతను అప్పట్లో ఒక ప్రభుత్వ ఉద్యోగి. ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని అధికారులను లోపరచుకొని నకిలీ ప్రొసిడింగ్ కాగితాలు పుట్టించి ఏకంగా గయాళు భూమిని కొట్టేయాలని అనుకున్నాడు. మా దగ్గర అన్ని కాగితాలు ఉన్నాయి పొలం మాదే న్యాయం చేయండి అంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పామూరు మండలం గుమ్మలంపాడు రెవిన్యూ పరిధిలోని సర్వే 2,3,4,5 నెంబర్లలో 41.21 ఎకరాల గయాళు భూమి ఉన్నది. మాజీ ప్రభుత్వ ఉద్యోగి నకిలీ పత్రాలను సృష్టించి అక్రమ పద్ధతిలో తమ కుటుంబంలోనీ వివిధ పేర్లతో పొందినట్లు సమాచారం. అయితే 9 మంది రైతులు ఆ భూమిలో సుమారు 40 ఏళ్ల నుంచి సాగు చేస్తూ ఉన్నారు. అందులో ఉద్యాన పంటలు బత్తాయి, మామిడి, యాపిల్ బేర్ తదితర పండ్ల తోటలు ను గత 20 సంవత్సరాల నుంచి పెంచుతూ అనుభవిస్తున్నారు. ఆ భూమిపై కన్నుపడ్డ మాజీ ప్రభుత్వ ఉద్యోగి గత వైసీపీ ప్రభుత్వంలో తొమ్మిది మంది రైతులపై కేసులు నమోదు చేయించాడు. కానీ ప్రస్తుతం సాగులో ఉన్న రైతులు మాత్రం గయాళు భూమి కావడంతో కుటుంబ పోసన జరిగేందుకు తాము ఉద్యానవన పంటలు సాగు చేశామని ప్రస్తుత రైతులు వాపోతున్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చి పొలం మాది అంటున్నారని, ఒకే కుటుంబంలో 42 ఎకరాల గయాళు భూమి ఎలా ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. నా ఇష్టం అప్పట్లోనే ప్రభుత్వ ఉద్యోగిని కాబట్టి అప్పట్లో ఉన్న రెవెన్యూ అధికారులు నాకు సహకరించారు. మీరు ఇప్పుడు ఖాళీ చేసి వెళ్లి పోవాల్సిందే అంటూ రైతులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్లో కేసులు బనాయించి సాగులో ఉన్న మమ్ములను నాన ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులు వాపోయారు.మాకు న్యాయం చేయండి గయాళు భూములో పంటల సాగు చేస్తున్నామని మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో బాధితులు వెళ్లి వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సాక్షాత్తు మంత్రి ఆదేశాలు ఇచ్చినప్పటికీ కిందిస్థాయి అధికారులు అమలు పరచడంలో విఫలం చెందారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నకిలీ పత్రాలు సృష్టించిన మాజీ ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని, పరిశీలించి ప్రస్తుతం సాగులో ఉన్న రైతులకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను కోరుచున్నారు.

వైసీపీ పట్టణ యూత్ అధ్యక్షుడిగా తుపాకుల అంజిరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : వైసిపి పట్టణ యూత్ అధ్యక్షులుగా తుపాకుల అంజిరెడ్డి నియమించారు. ఆయన నియామకం పట్ల మండల వైసీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు. తుపాకుల అంజిరెడ్డి మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకం తో పదవిని అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి లకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేస్తానన్నారు.

దర్శి ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ కల సాకారం

సీఎం చంద్రబాబు హామీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మంగళవారం అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై జరిగిన చర్చలు బడ్జెట్ సమావేశాలపై ప్రజల నుండి సానుకూలత వ్యక్తం అవుతున్నట్లు డాక్టర్ లక్ష్మీ సీఎంకు కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. దొనకొండ ప్రాంతంలో సోలార్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం సాను కూలంగా స్పందించడం అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల ఆమె ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆయా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా మన ప్రభుత్వం దర్శిలో చేపట్టిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి పునర్ ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లో మనం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్ళేందుకు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే దర్శి ప్రాంత అభివృద్ధిలో కీలకమైన అక్కడి ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూలు నిర్మాణానికి వెంటనే కార్యరూపం దాల్చాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం నుండి సంబంధించిన నిధుల మంజూరుకు సిద్ధమని కేంద్రం నుండి రావాల్సిన నిధులు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ ను త్వరితగతిన పూర్తి చేసి అక్కడి ప్రజలకు అన్న క్యాంటీన్ అందుబాటులోకి తేవాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను కోరారు. అదేవిధంగా దొనకొండ వెంకటాచలం పల్లి రెండు లైన్ల రోడ్ల విస్తరణ అవసరమైన 50 కోట్ల నిధులను మంజూరు చేసి దర్శి అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం తిరస్థాయిగా నిలవాలని కోరినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా నిధులు మంజూరు చేయాలని కూడా కోరినట్లు ఆమె తెలిపారు. దర్శి అభివృద్ధి బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందేలా మీరు చూడాలని సీఎం చంద్రబాబు డాక్టర్ లక్ష్మీ కోరినట్లు ఆమె తెలిపారు.

వైద్యానికి రూ.10వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలు గ్రామానికి చెందిన గుర్రం చంద్రబాబుకు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురికావడంతో వైద్యులు హార్ట్ సర్జరీ చేయడం జరిగింది. ఇప్పటివరకు వారి కుటుంబ సభ్యులు సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేయించారు. అయినా వైద్యులు ఇంకా మెరుగైన వైద్యం చేయించాల్సి ఉందని తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వైద్యచికిత్స చేసుకోలేక ఇబ్బంది పడుతున్నారు అన్నా విషయాన్ని స్థానికులు వెంకటరామిరెడ్డి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులకు తెలుపగా మానవసేవయే మాధవ సేవ అనే సేవాదృక్పథంతో స్పందించి టీం సభ్యుల సహకారంతో వైద్యఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు మంగళవారం బాధితుని నివాసంలో కలిసి పరామర్శించి కుటుంబసభ్యులకు పదివేల రూపాయలు నగదు అందచేశారు తగిన వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు సూచించారు. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న సమయంలో ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు పందన బోయిన భూపాల్, సుధాకర్ యాదవ్, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవ కేంద్రాల్లో కందులు విక్రయించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలలో కందులు విక్రయించుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని మారెళ్ళ, జమ్మల మడక గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీపీ సుంకర సునీత అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కందుల క్వింటా ధర 7550 రూపాయలుగా ధర నిర్ణయించిందని కంది పంట సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో కందులు విక్రయించాలని ఆయన అన్నారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ రబీ202 4ఈ పంట నమోదు చేయించుకున్న రైతుల తుది జాబితాను రైతు సేవ కేంద్రాల వద్ద ప్రదర్శిస్తారని తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు అందజేయు వ్యక్తిగత పనిముట్లు కొరకు రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు వై రాధామని, టీ బాల వెంకయ్య, రైతులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి ద్వారా రుణాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సంఘాలలోని మహిళలు స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని ఆదాయాన్ని పొంది అభివృద్ధి చెందాలని వెలుగు డిజిఎం వీరేష్, వెలుగు ఏజీఎం చార్లెస్ హర్షవర్ధన్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బకాయిల వసూళ్ల పై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంఘాల్లోని మహిళలకు మార్చి 31 లోపు స్త్రీ నిధి ద్వారా రుణాలు మంజూరు చేయాలి. ఎన్ పీఏలో ఉన్నటువంటి గ్రామ సంఘాల రుణాలన్నింటిని పూర్తిగా వసూలు చేయాలి. స్త్రీనిధిలో రుణం తీసుకొని ఎవరైనా మరణిస్తే ఇన్సూరెన్స్ ద్వారా క్లైమ్ వస్తుందన్నారు. స్త్రీ నిధి ద్వారా రుణం పొందిన గ్రామ సంఘాలకు స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ వారు ఇన్సెంటివ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. స్త్రీ నిధి ద్వారా రుణాలు పొందాలనుకునే సంఘాలు స్త్రీ నిధి బ్యాంకులో డిపాజిట్ 5000 గ్రూప్ మొత్తం మీద చెల్లించాలని చెప్పారు. ఈ మొత్తం గ్రూపులకు స్త్రీ నిధి బ్యాంకు వారు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఎం హనుమంతరావు, వెలుగు సీసీలు కే కోటేశ్వరరావు, కే.రత్నకుమారి, అకౌంటెంట్ జి.మార్తమ్మ పాల్గొన్నారు.

యాంత్రీకరణతో బహుళ ప్రయోజనం

- వ్యవసాయాధికారి ప్రసాద రావు

విశాలాంధ్ర - తాళ్లూరు: ఆధునిక వ్యవసాయ పరికరాలు వాడటం వలన ఖర్చు తగ్గటంతో పాటు సమయం ఆదా అవుతుందని వ్యవసాయాధి కారి ప్రసాదరావు అన్నారు. తాళ్లూరు -1, తాళ్లూరు -2 రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వేరు శనగ కాయలు విడదీసే యంత్ర పరికరం వినియోగించటంలో మెళకువలు రైతులకు వివరించారు. యంత్రం పనిచేయు విధానాన్ని వివరించారు. వీఏఏ కె వెంకట రావు రైతులు పాల్గొన్నారు.

26న బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు

విశాలాంధ్ర - రేపల్లె : ఈనెల 26వ తేదీన జరుగుతున్న 2025-26 సంవత్సరానికి రేపల్లె బార్ అసోసి యేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి సోమవారం పదిమంది నామినేషన్లు సమర్పించగా మంగళ వారం 9 మంది మొత్తం 19 మంది నామినేషన్లు పత్రాలు అందజేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి న్యాయ వాది గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవికి యు.శ్రీనివాస రావు, జివి శివయ్య, కోశాధికారి ఆళ్ల సూరిబాబు, వై.రాజేష్, లైబ్రరీ సెక్రెటరీ పదవికి జహంగీర్ బేగ్, వి.కిషోర్, మహిళ ప్రతినిధు లుగా ఏ.శ్రీనివాసకుమారి, ఎస్.వెంకట శివకుమారి, కార్యవర్గ సభ్యులుగా వై.ధర్మతేజ, జి.రామా రావు, జి.కుమార్‌బాబులు మంగళ వారం నామినేషన్లు దాఖలు చేసి నట్లు ఎన్నికల అధికారి తెలి పారు.19న నామినేషన్ పరిశీలన ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 26వ తేదీన ఉదయం 10:30 నుండి 4:30 వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు.

పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

- మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణ ప్రజలు ఇంటి పన్ను, మంచినీటి కుళాయిల పన్ను,ఖాళీ స్థలాల పన్నులు, ఇతర షాపుల అద్దెలు,ఈ నెల 31వ తేదీలోపుగా చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు కోరారు.మంగళవారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఇంటి పన్నుల కన్న ఎక్కువగా నీటి పన్ను అధికంగా చెల్లించవలసి ఉన్నదని సకాలంలో టాక్సీలు అన్ని చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు.ఈ నెల 31వ తేదీ లోగా మంచినీటి కుళాయి పన్నులుచెల్లించని యెడల కనెక్షన్లు తొలగించడం జరుగుతుందని కమిషనర్ ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ఆదే శాల మేరకు రైతులు రైతు విశిష్ట సంఖ్యను తప్ప నిసరిగా నమోదు చేయిం చుకోవాలని పర్చూరు వ్యవ సాయ శాఖ అధికారి మోహన్‌రావు అన్నారు. మండలంలోని పోలూరు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, సబ్సిడీలు, పంట నష్టం, రాయితీ వంటి పథకాలా న్నింటికి రైతు విశిష్ట సంఖ్య ఉపయోగపడు తుందని సొంత పొలం ఉన్న ప్రతి ఒక్కరైతు ఏపీ ఎఫ్ఆర్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, దీని ద్వారా రైతులకు రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి అవకాశాలు ఉన్నాయని తెలి పారు. రైతులు రైతు సేవ కేంద్రంనికి వెళ్లి వివరాలు నమోదు చేయించుకో వాలన్నారు. రైతు భరోసా కేంద్రానికి వచ్చేట పుడు రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కు లింక్ అయినా ఫోన్ నెంబర్, పొలం పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని వెళ్లాలన్నారు. రైతులకు సెనగ పంటల వచ్చి ఎండు తెగులు నివారణ గురించి వివరించారు. కార్యక్రమ ంలో బాపట్ల పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షులు రాయపాటి సీతయ్య, వ్యవసాయ శాఖ అధికారి యన్. మేరమ్మ,వీఏఏ లీలావతి, గోరంట్ల ఆదినారాయణ, సుండిరి అంకమ్మచౌదరి, రైతులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడు శివారెడ్డి గృహ ప్రవేశ మహోత్సవం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని దిండు పాలెం పంచాయతీలోని శ్రీరామ్ నగర్ చెందిన మాజీ సైనికులు దోమ శివా రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి,ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు రుక్మాదరావు, మునిపల్లె శ్రీనివాసరావు, కరి సుబ్బారావు, కొకి ధర్మారెడ్డి, పూరి బండి సాంబశివరావు, సుబ్బారెడ్డి, శివ కేశవరెడ్డి, సింహా రెడ్డి, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గుదె రాజారావు అధ్యక్షతన పట్టణం లోని ఎన్జీవో కార్యాలయం దగ్గర పాత బస్టాండ్లో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు జెండా దిమ్మె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లా డుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందు తీసుకెళ్ళే పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టి బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి రాజ్యాంగం అమలైతే ప్రతి ఒక్కరికి ఆర్థిక సామా జిక ఫలాలు అందుతాయని మాన్యశ్రీ కాన్సీరామ్ పార్టీ స్థాపించి రాజ్యాధికారం రుచి చూపించిన ఏకైక వ్యక్తి మాన్యశ్రీ కాన్సీరామ్ అన్నారు.ఆయన అడుగుజాడల్లో నడిచి రాజ్యాధికారం కైవసం చేసుకుని ఈ దేశాన్ని పరిపాలించే లక్ష్యముగా ముందుకు వెళ్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పాలపర్తి సంతమ్మ,మిండాల ఝాన్సీ,నల్లమోతు శామ్యూల్ జాన్సన్,కోపూరి రాజారావు,వేపూరి జోసెఫ్,చింత ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మందులు పిచికారి

సమయంలో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - బాపట్లటౌన్ : రైతులు పురుగు మందులు పిచికారి చేయు నప్పుడు వస్త్రాలను ధరించాలని లేకుంటే ఆ మందులు విష ప్రభావం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి తెలిపారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలోని కీటక శాస్త్ర విభాగంలో మార్చి 18న మంగళవారం రైతులకు పురుగుల మందుల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని కీటక శాస్త్ర విభాగంలో జరిగిన పురుగుమందుల వినియోగ పద్ధతులు వాటి సురక్షిత వాడకంపై నిర్వహించ బడిన శిక్షణ శిబిరంలో ఆమె రైతులను ఉద్దేశించి ప్రసం గిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పురుగు మందులను క్రమ పద్ధతిలో విని యోగిస్తే రైతు కుటుంబానికి భద్రత ఉంటుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రైతు లకు వ్యక్తిగత రక్షణ వస్త్రాలను ఒక కిట్టుగా రూపొందించి అందజేయ డం జరిగిందన్నారు.పంట పొలాల్లో పురుగు మందులను వెదజల్లేట ప్పుడు ఈ వస్త్రాలను ప్రతి రైతు తప్పనిసరిగా ధరించి ఆ విష ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవాలని కోరారు.సహాయక ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్ పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహనా తరగతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి, ఇటికంపాడు గ్రామానికి చెం దిన 35 మంది రైతులు పాల్గొని శిక్షణ పొందారు. ఈ కార్యక్రమ భాగంలో ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త డాక్టర్ కె.సుశీల తదుపరి వ్యాధి శాస్త్ర విభాగం ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ ప్రజలను అమ్మవారు ఆశీర్వదించాలని చీరాల వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు.మంగళవారం చీరాల ప్రసాద్ థియేటర్ వద్ద రేణుకా దేవి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో కరణం వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాటా ్లడుతూ చీరాల నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం కీర్తివారిపాలెం గ్రామ వాస్తవ్యులు గడ్డం సాయి కృష్ణ,సులోచన నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల2024-2025 విద్యా సంవత్సరానికి ఏ గ్రేడ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సి పాల్ వి.మోహన్‌రావు తెలి పారు. మంగళవారం అకడమిక్ ఆడిట్ సభ్యులు కళాశాలను సందర్శించి కళా శాల అభివృద్ధికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏ గ్రేడ్ సర్టిఫికెట్ను ప్రిన్సి పాల్‌కు ప్రధానం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల్లో 45 శాతం నేర చరితులు

విశాలాంధ్ర - మార్టూరు : దేశవ్యాప్తంగా ఉన్న 4100 మంది ఎమ్మెల్యేలలో 45 శాతం మంది నేర చరితులుగా ఉన్నారని ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.అందులో 29 శాతం మంది తీవ్ర మైన నేరారోపణలను ఎదుర్కొంటున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన ఎమ్మెల్యేలలో అత్యధికంగా 79 శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నార న్నారు. 69 శాతం ఎమ్మెల్యేలతో కేరళ,తెలంగాణా రాష్ట్రాలు రెండవ స్థానంలో ఉన్నాయన్నారు.తర్వాత 65 శాతం మంది ఎమ్మెల్యేలతో బీహార్ మూడో స్థానంలో ఉందన్నారు.దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాం తాల్లోని అందరి ఎమ్మెల్యేల ఎన్నికల అఫ్డివిట్ల ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ ఈ విశ్లేషణ చేసిందన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న అందరి ఎమ్మెల్యేల మొత్తం ఆస్తి 73 వేల 348 కోట్లు అన్నారు. నాగాలాండ్, త్రిపుర,మేఘాలయ రాష్ట్రాల ఉమ్మడి బడ్జెట్‌కు ఇది సమానం అన్నారు. దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేల సగటు ఆస్తి రూ.17.92 కోట్లుగా ఉందన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపాలిటీలో నిరుపేదలు నివసించే కాలనీలు గుర్రాల కాలనీ, ఎరుకల కాలనీ, మొండి తోకపాలెంలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆయా కాలనీల మహిళలు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు సమస్యలను పరిష్కరించాలన్నారు. మద్యం బెల్ట్ షాపులు, పేకాట శిబిరాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ను మహిళలు కోరారు.

చిరుధాన్యాలు ఆవశ్యకతపై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల వ్యవసాయ కళాశాలలోని జన్యుశాస్త్రం మొక్కల యొక్క పెంపకంలో భాగంగా మంగళవారం సేంద్రియ చిరుధాన్యాలు సాగు,సస్యరక్షణ,విత్తన ధృవీకరణ యొక్క ప్రాముఖ్యతపై కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనరాణి మాట్లాడుతూ సేంద్రియ చిరుధాన్యాలు ఆవశ్యకత,వాటి సాగు విధానం గురించి రైతులకు తెలియజేశారు. అలాగే చిరుధాన్యాలు సాగు రైతులకు లాభాలను చేకూరుస్తాయని,వాటి వలన కలిగే ఉపయోగాలు గురించి తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో డాక్టర్ లాల్ అహ్మద్,డాక్టర్ తుషార రాణి,డాక్టర్ వినయ్ కుమార్ పాల్గొని సేంద్రియ చిరుధాన్యాలు సాగుపై వారి ఉద్దేశాలను వ్యక్తపరిచారు.

కూరగాయల రైతులకు 50శాతం రాయితీపై సబ్జీ కూలర్లు

విశాలాంధ్ర - అద్దంకి : కూరగాయల సాగు రైతులకు 50 శాతం రాయితీపై సబ్జీ కూలర్లు అందిస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారిని దీప్తి తెలిపారు. మంగళవారం మండలంలోని కొంగపాడు,మణికేశ్వరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.దీప్తి మాట్లాడుతూ సబ్జీ కూలర్లు 25 కేజీల కెపాసిటీ గల యూనిట్‌కి పూర్తి ఖరీదు రూ.21వేలు కాగా 50 శాతం రాయితీపై రూ.10500కి అందిస్తున్నట్లు తెలిపారు.50 కేజీల కెపాసిటీ,100 కేజీల కెపాసిటీ యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన ఈ పంట తుది జాబితా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి,విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారులు ఆర్.శోభాచంద్,జి.శేషు గోపాలం అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మండలంలోని అడవులదీవి క్లస్టర్‌లోని తాళ్లతిప్ప మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ,విద్యార్థుల హాజరు పట్టీలు,మిడ్ డే మిల్స్ రికార్డులను తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం మెనూ అమలు తీరును పరిశీలించారు.అలాగే విద్యార్థులకు అందిస్తున్న రాగి జావను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో రికార్డులు నిర్వహణ సరిగ్గా పక్కగా ఉండాలన్నారు.విధి నిర్వహణలో ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓలు సూచించారు.

బయోగ్యాస్ ప్లాంట్ భూములలో
రిలయన్స్ బృందం పరిశీలన

విశాలాంధ్ర-పీసీపల్లి : రిలయన్స్ సంస్థ రూ.130 కోట్లతో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంట్ నిర్మా ణానికి అవసరమైన భూమిని మంగళవారం రిలయన్స్ బృందం పరిశీలించింది. మండలంలోని పెదఇర్లపాడు రెవెన్యూలో సర్వే నెంబరు 652లో 475.57ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అది నిప్ష్ ప్రాంతంలో ఉంది. రిలయన్స్ సంస్థ ప్రతినిధులు రెవెన్యూ అధికారులతో కలిసి ఆ భూమిని పరిశీలించారు. అక్కడ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం కావడంతో చివరిసారిగా పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. త్వరలో నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం ప్రకటించ డంతో రిలయన్స్ ప్రతినిధులు భూసేకరణతోపాటు ఇతర పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తికి గాయాలైన సంఘటన మండల కేంద్రమైన ముండ్లమూరులోని బ్రహ్మంగారి దేవాల యం వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగింది. హాస్పిటల్ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు దొర్నాల పట్టణానికి చెందిన రంగస్వామి అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై తాళ్లూరు మండలం తురకపాలెం పాలెం గ్రామం లోని ఉన్న కొత్త ఊరిలో ఉన్న తన చెల్లెలు వద్దకు వెళుతూ ప్రమాదవశాత్తు దర్శి అద్దంకి రహదారిలో బ్రహ్మంగారి దేవాలయం వద్ద ఉన్న నక్కల వాగు బ్రిడ్జిపై గోడను ఢీ కొట్టి స్పృహ తప్పి పడిపోయాడు. ఆ మార్గంలో వెళుతున్న వ్యక్తులు యువకుడిని ఎత్తుకొని పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లారు. స్పందించిన వైద్య సిబ్బంది అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి ఇంటికి పంపించేశారు.

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - నిజాంపట్నం : బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు,బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు,బీసీ సంక్షేమ సంఘం రేపల్లె నియోజక వర్గ యువజన అధ్యక్షులు కొనికి వెంకట్రావు అన్నారు.మంగళవారం నిజాంపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి,సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.బీసీలనే వెన్నెముకగా భావిస్తూ వారి స్వయం సమృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు.దానిలో భాగంగా బీసీలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా పలు పథకాలను అమలు చేస్తుందన్నారు.బీసీలకు వెన్నుదన్నుగా బీసీలకు బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు,ఆదరణ-3 పథకం వంటివి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.ఈ పథకం కింద వివిధ బీసీ కులాల వృత్తిదారులకు స్వయం ఉపాధికి పనిముట్లు అందిస్తున్నారున్నారు.కావున అర్హులైన బీసీ కుల వృత్తిదారులు ఆదరణ-3 పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు.బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా జాయింట్ సెక్రెటరీ బడుగు శివ రాకేష్,నర్రా సునీల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కారు టైరు పగిలి వ్యక్తి మృతి..

మరో ముగ్గురికి గాయాలు...

విశాలాంధ్ర - మార్టూరు : జాతీయ రహదారిపై కారు టైరు పగిలి అదుపుతప్పిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం మార్టూరు మండలం బొల్లాపల్లి గ్రామ సమీపంలో జరిగింది. హైవే పెట్రోలింగ్ సిబ్బంది రవి స్థానికుల వివరాల ఇలా ఉన్నాయి. విశాఖ పట్టణానికి చెందిన భీమన నవీన్(32) గుంటూరుకు చెందిన తన స్నేహితుని కుటుంబ సభ్యులు నలుగురు పురుషులు,ఇద్దరి స్త్రీలు,ఒక పాపతో కలిసి మొత్తం ఏడుగురు తమిళనాడు రాష్ట్రంలో తీర్థయాత్రలు ముగించుకుని తిరుగు ప్రయాణమైయ్యారు.ఈ క్రమంలో బొల్లాపల్లి టోల్ గేట్ దాటి సుమారు 500 మీటర్ల ప్రయాణం తర్వాత వీరు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ముందు టైరు ఒక్కసారిగా పగిలి అదుపుతప్పి రహదారి పక్కన గల కాలువ కల్వర్టును వేగంగా ఢీ కొట్టింది.ప్రమాద ధాటికి డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్న నవీన్ ఎయిర్ బ్యాగులు ఓపెన్ అయినప్పటికీ ఛాతి కారు ముందు భాగానికి వత్తుకొని తీవ్రంగా గాయపడ్డాడు.కారులో ఉన్న వారిలో చిత్తర జయభారతి, కసినికోట భావన,అఖిల్‌లు ఓ మోస్తరు గాయాల పాలయ్యారు.సమీపంలో ఉన్న హైవే పెట్రోల్ పెట్రోలింగ్ సిబ్బంది రవి పోలీసులకు సమాచారాన్ని అందించి హైవే అంబులెన్స్ వాహనంలో గాయపడిన నలుగురిని ఒంగోలు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో నవీన్‌ను పరిశీలించిన వైద్యులు అప్పటికేఅతను మృతిచెందినట్లు ధృవీకరించారు.రహదారికి అడ్డంగా ఉన్న వాహనాన్ని పెట్రోలింగ్ సిబ్బంది పక్కకు తరలించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాలుగు పొగాకు బ్యారన్లు మంటల్లో దగ్ధం

విశాలాంధ్ర-జరుగుమల్లి : జరుగుమల్లి మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామము నందు అకస్మాత్తుగా బ్యారన్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగి నాలుగు బ్యారన్లు అర్ధ రాత్రి పూర్తిగా దగ్ధమైన సంఘటన నెలకొంది. కాలిపోయిన బ్యార న్లను మంగళవారం మండల వ్యవసాయ అధికారి డి .యుగంధర్ రెడ్డి పరిశీలించారు. ఈ నేపథ్యంలో స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రావి పద్మ, ఉన్నం వెంకట్రావు, రావి ఆదెమ్మ, నేతి మాలకొండయ్య, నర్రా శ్రీనివాసరావు, నర్రా మురళి, పావులూరి రామారావు, పావులూరి వెంకటేశ్వర్లు, వీళ్ళందరూ బాధిత రైతులని, వీళ్ళందరు కలసి 4 బ్యారన్లలో పొగాకు కాల్పు చేసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ఒక్కో బ్యారన్ లోపల సుమారు 10 క్వింటాళ్ల పొగాకు ఉందని దాని విలువ 3 లక్షల వరకు ఉంటుందని, అలాగే చెక్క కమ్ముల. విలువ లక్ష రూపాయలు, గొట్టాల విలువ రూ.20 వేలు, పొయ్యి విలువ రూ.50 వేలు, అలాగే గోడలు తిరిగి నిర్మించ డానికి కట్టుబడితో పాటు రూ.10 లక్షల వ్యయం అవుతుందని, అల్లుడు కర్రకి రూ.50 వేలు, పురికి రూ. 3 వేలు, కటర్స్, రేకులు కలిపి లక్ష రూపాయలు వెరసి ఒక్కో బ్యారన్ కి రూ. 17 లక్షల నష్టం జరిగిందని, నాలుగు బ్యారన్లకి కలిపి 68 లక్షల వరకు నష్టపోయామని రైతులు అధికారి ముందు వాపో యారు. గ్రామ రైతులు రావి నాగేశ్వరరావు, బాధిత రైతులు, గ్రామ సహాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు
ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఎంబీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతా మని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న డిమాండ్ చేశారు. ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న జిల్లా పర్యటనలో భాగంగా సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంబీసీ వర్గాలకు స్థానిక సంస్థలు 5 శాతం రిజర్వేష న్లను, దేవాలయాల పాలక మండలిల్లో సభ్యత్వాలు, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎస్సీ మైనార్టీలవారికి కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామని,ఎంబీసీ వర్గాల వారికి 100 యూనిట్ల నుండి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా,ఆ సామాజిక వర్గాల వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి అధికారం వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆ సామాజిక వర్గాలను పట్టించుకున్న దాఖలా లేవన్నారు.ఎంబీసీ కార్పొరేషన్ పాలక మండలి చైర్మన్ డైరెక్టర్లను ఇంతవరకు ప్రకటించలేదని,కూటమి ప్రభుత్వానికి సంచార జాతులు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కత్తుల గోపి,దార్ల సురేష్,చల్లా చిరంజీవి,కత్తుల వెంకటేశు లు,చల్లా కొండయ్య, కత్తుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని ఆరవల్లిపాడు గ్రామంలో పడమర కంభపాడు వారి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ద్వారా ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. క్వింటా రూ.7550 మద్దతు ధర వస్తుందని, అమ్మిన వెంటనే ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. గతంలో ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఆధార్ కార్డుతో వ్యవసాయ సహాయకులని సంప్రదించా లన్నారు. మండలంలో మొత్తం 2391 మంది రైతులు 5515 ఎకరాల్లో కంది సాగు చేశారని, వారందరూ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలంటూ ఏఓ కోరారు. సహాయకులు ధనరాజ్, గ్రామస్తులున్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - కనిగిరి: విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని స్థానిక విద్యుత్ కార్యాలయం నందు మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పాల్గొని మాట్లాడుతూ 2018 నుంచి విద్యుత్ మీటర్ రీడర్స్ యొక్క సేవలను ఉపయో గించుకుని ఇప్పుడు వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా స్మార్ట్ మీటర్స్ పేరా ప్రభుత్వం వారి భవిష్యత్తును అంధకారంలో పడేసిందన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ మీటర్ రీడర్స్‌ను పర్మినెంట్ చేస్తామని చెప్పి వారి చేత వెట్టి చాకిరీ చేయించుకుని వారికి ఎటువంటి ఉద్యోగ భద్రత కల్పించలేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలిపిన ప్రభుత్వాలు ఆ ఆదేశాలను విస్మరించాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు విద్యుత్ మీటర్ రీడర్స్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూడు డివిజన్లో కూడా వారి ఉద్యోగాలు పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఖాసిం పిరా, విద్యుత్ మీటర్ రీడర్స్ అధ్యక్షుడు పిచ్చయ్య, ఉపాధ్యక్షుడు ఐజాక్, కోశాధికారి ఎలీషా, కార్యదర్శి అబ్బుల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రఫీ, రవి,ఏడుకొండలు, చాంద్, ప్రసాద్, కృష్ణ, కొండల్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పోతురాజు కాలువ ఆధునీకరణలో అవినీతిపై చర్యలు తీసుకోండి

- అసెంబ్లీలో మున్సిపల్ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలులోని పోతురాజు కాలువ ఆధునీకరణ పనులలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కోరారు. అసెంబ్లీ సమావేశాలలో మంగళవారం దామచర్ల మాట్లాడుతూ 2014-19 కాలంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా ఒంగోలులోని పోతురాజు కాలువ, నల్ల కాలువ అవుతే నీకన్నా పనుల కోసం రూ. 89.75 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారి ఆధునీకరణ పనులకు బ్రేక్ పడిందన్నారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో రూ. 62 కోట్లు మంజూరు చేసిందన్నారు. ముగ్గురు కాంట్రాక్టర్లు మారిన పనులు మాత్రం పూర్తి కాలేదన్నారు. రూ. 41.75 కోట్ల నిధులు తీసుకున్నారన్నారు. ఈ పనులు పై వెంటనే విచారణ జరిపించి , మిగిలిపోయిన పనులకు ఎస్టిమేషన్ తయారుచేసి వెంటనే పనులు ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే యువగళం సందర్భంగా నారా లోకేష్ బాబు ఒంగోలుకు వచ్చినప్పుడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంకు ఎస్టిమేషన్లు తయారుచేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి సమాధానం గా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమాధానం ఇస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పోతు రాజు కాలువ ఆధునీకరణ కోసం రూ.78.50 కోట్లతో ఎస్టిమేషన్ వేయటం జరిగిందన్నారు.రూ. 62.75 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో రూ. 48.10 కోట్ల పనులు జరిగాయన్నారు. గత ప్రభుత్వం 5.80 కిలోమీటర్లు కట్టిన వాల్ కు సక్రమంగా బెడ్ వేయని కారణంగా 50 మీటర్ల వాల్ వంగిపో యిందన్నారు. దీనిపై వెంటనే విచారణ జరిపి స్తామని, చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. అలాగే పోతురాజు కాలువకు 19.40 ఎం ఎల్ డి వేస్ట్ వాటర్ పోతుందని, అలాగే నల్ల కాలువకు 14.22 ఎం ఎల్ డి వేస్ట్ వాటర్ వస్తుందన్నారు. మొత్తం 33.62 ఎం ఎల్ డి వేస్ట్ వాటర్ ఈ కాలువలలో కలుస్తుంది అన్నారు. దీనిని నివారించేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టంకు త్వరలో టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు.

సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలి

- ప్రమోషన్ ఛానెల్‌ను కల్పించాలి

- కలెక్టర్‌కు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ల సంఘం వినతి

విశాలాంధ్ర-ఒంగోలు: న్యాయ బద్ధమైన మా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను సచివాల యం ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సంఘం కోరింది. మంగళవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి కలెక్టర్కు సమస్యలను వివరించారు. ప్రధానంగా సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఒకటి నాలుగు డిపార్ట్మెంట్లకు సంబంధి చిన పనులు చేపిస్తు న్నారని వివరించారు. అయినా కూడా మాకు తగిన ప్రమోషన్ ఛానెల్ లేదని వాపోయారు. తమతో పాటు రిక్రూట్ అయిన తోటి సచివాలయం ఉ ద్యోగులు చాలా మంది ప్రమోషన్ మీద వెళు న్నప్పటికి ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు కనీసం ప్రమోషన్ ఛానెల్ కూడా లేని దుస్థితిలో ఇంజనీర్లు ఉన్నారని ఆవేదన వ్యక్త పరిచారు. సచివాలయంలో అన్ని అభివృద్ధి పనులతో పాటు వివిధ సర్వేలు చేయడంలో ఇంజనీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారని. వివరించారు. ఒకే సారి 4 ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ పనులు చేయాల్సి రావడంతో ఎటు పాలు పోక పని ఒత్తిడితో సతమతం అవుతున్నారని ఇంజనీర్లు ఆవేదన వ్యక్త పరిచారు. ఇంజనీర్లను వారి మాతృశాఖలు అయిన పిఆర్, ఆర్ డబ్ల్యుఎస్, ఇరిగేషన్, హౌసింగ్ వంటి వివిధ ఇంజినీరింగ్ శాఖలలోకి తమను హేతుబద్దత చేసి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఇంజనీర్లు సూచించిన పలు అంశాలు, సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్ట కలిసిన వారిలో ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏవి శివ సూర్య తేజ, జిల్లా నాయకులు రామాంజనే యులు, వెంకట రమేష్, రాజేష్, పలువురు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

క్రీడాకారిణిని అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర -ఒంగోలు: డిసెంబర్ - జనవరి నెలలో ఢిల్లీలో జరిగిన 67వ జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో 10 మీటర్ షూటింగ్ (పిస్టల్)సీనియర్, జూనియర్ మిక్స్‌డ్ టీం విభాగలలో సిల్వర్ పతాకాలు సాధించిన కొత్తపట్నం మండలం, రంగాయపాలెం గ్రామానికి చెందిన ద్వారం ప్రణవిని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా ఖేలో ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌లో 4వ స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. గతంలో కూడా జాతీయ స్థాయిలో పతకాలు సాధించింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రెండు సిల్వర్ మెడల్‌లు సాధించడం గర్వించదగ్గ విషయమని, భవిష్యత్తులో మంచి నైపుణ్యాన్ని కనబర్చి ప్రకాశం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, చదివేకళాశాలకు మంచి పేరు తీసు కురావాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అభిప్రాయపడ్డారు. ప్రణవి వెంట తండ్రి జాలిరెడ్డి ఉన్నారు.

రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల: రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని వినియో గించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రంగాకృష్ణ కోరారు. మంగళవారం మండలంలోని ఇమ్మిడి చెరువు కవ్వంపాడు, పాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్లో పండించిన కంది పంటను ఏపీ మార్క్ఫెడ్ ద్వారా ఏర్పరచిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యము అమ్ముకోవాల్సిందిగా రైతులకు తెలిపారు ప్రభుత్వ మద్దతు ధర కంది క్వింటాలకు 7550/- రూపాయలుగా నిర్ణయించింది కనుక రైతులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్ స్కీమ్ నందు ఎవరికైనా 19 ఇన్స్టాల్మెంట్ నగదు జమ కానిచో వారు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సమాచారం తెలిపి సమస్యను పరిష్కరించుకొనవచ్చని వివరిం చారు. ప్రతి రైతు ఏపీ ఎఫ్ ఆర్. పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేపించుకొని ఫార్మర్ సెంట్రల్ ఐడి ను పొందవలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే అన్ని ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రైతు నమోదు సంఖ్య ను కచ్చితంగా అమలు చేస్తారని తెలియపరిచారు.

మే 10 నుండి అంకమ్మ తల్లి కొలుపులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడు మండల కేంద్రంలో అనాధిగా వస్తున్న వడ్డి రాజుల ఆరాధ్య దైవం శ్రీ అంకమ్మ తల్లి కొలుపులు మే 10 వతేది నుండి 17వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుంజి కొండయ్య, కమిటీ సభ్యులు తెలియజేశారు. ప్రతి మూడేళ్ళ కు ఒకసారి అత్యంత వైభవోపేతంగా నిర్వహించే ఈ కొలుపులకు పొరుగు రాష్ట్రాల తో పాటు సుధూర ప్రాంతాలలో ఉన్న భక్తులు, భాగస్వాములు హజరయ్యి కొలుపులను నిర్వహించాలని కోరారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన, కొండయ్య

విశాలాంధ్ర – బాపట్ల : విజయవాడ మున్సిపల్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు మూడు రోజులు క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా క్రీడా పోటీలను శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు.ఈ ఆటల పోటీలలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర – చీరాల : మంగళవారం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఉత్సాహంగా పాల్గొన్నారు.నియోజకవర్గంలోని సమస్యలతో తలమునకలై ఉండే ఎమ్మెల్యే మాలకొండయ్య చీరాల ఆటల పోటీలలో తళుక్కుమనడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

23న ఉల్లాస్ పరీక్షలు

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో అధ్యక్షతన ఈనెల 23వ తారీఖున ఎఫ్ఎల్ ఎన్ఎటి ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరొసి అసెస్మెంట్ టెస్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాఘవేంద్ర మాట్లాడుతూ మండల ఎంఈఓ చైర్మన్లు, ఏపీఎం కన్వీనర్గా వ్యవహరిస్తారని, ఐసీడీఎస్ ప్రాజెక్టు సభ్యులుగా ఉంటారని తెలియజేస్తూ వచ్చిన సభ్యులకు మంచినీటి సదుపాయం మరుగు దొడ్లు లాంటివి అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు చూడాలని తెలిపారు. ఏపీఎం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పరీక్ష రాసేందుకు 20 సెంటర్లు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. సిసి బ్రహ్మయ్య. వెంకటనారాయణ వి.ఓ.ఏ లు తదితరులు పాల్గొన్నారు.

యంయస్ అకౌంటెంట్లు అన్నీ రుణాలను 100 శాతం రికవరీ చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు: మండల సమాఖ్య అకౌంటెంట్లు తీసుకున్న రుణాలను 100 శాతం రికవరీ చేయాలి అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి నారాయణ కోరారు. స్థానిక టిటిడిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లీగల్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ లు సిబ్బందిని మండలాలు వారిగా అన్ని రుణాలు పై సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి, ఉన్నతి, సి ఐ ఫ్, జీవనోపాధులు, రుణాలను త్వరితగతిన రికవరీ చేయించి జిల్లాను ముందంజలో ఉంచాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అకౌంటెంట్లు, క్లస్టర్ లీగల్ కోఆర్డినేటర్లు జిల్లా లీగల్ కోఆర్డినేటర్ బెజ్జం రమేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

– బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : ప్రకృతి విపత్తులు,ఆపత్కాల సమయాల్లో విద్యుత్శాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సచివాలయంలో ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ను మాజీ విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావుతో కలిపి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో, సంస్థాగతంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సాను కూలంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విజయవాడ బుడమేరు వరదలు, తుఫానుల సమయంలో ప్రాణాలకు తెగించి విధినిర్వహణలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను ఉద్యోగుల సహాయంతోనే మరలా గాడిలో పెడుతున్నామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తమ హక్కులను కూడా కోల్పోయారని,కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తమ సమస్యలు పరిష్కారం అవుతాయ నన్న నమ్మకం ఏర్పడిందని సంఘం నేతలు తెలిపారు. బీసీ నేత కేశన శంకరరావు,ఉపాధ్యక్షులు జీ.రాము, సెక్రెటరీ ఫైనాన్స్ ఎస్.వెంకటేశ్వర్లుతో పాటు ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన సంఘం నేతలు పాల్గొన్నారు.

మహిళలకు అండగా శక్తి మొబైల్ యాప్



– జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర – బాపట్ల : మహిళలకు అండగా శక్తి మొబైల్ యాప్ ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్లు,బస్టాండ్లు,ఇతర ముఖ్యమైన కూడళ్లను,ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు శక్తి మొబైల్ యాప్ యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు.ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని,రక్షణగా ఉంటాయన్నారు.శక్తి మొబైల్ యాప్లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు.దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను,ఫ్యామిలి కౌన్సిలింగు,సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ల ఫోను నంబర్లు,హెల్ప్ లైను నంబర్లు,వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు.మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్లోని సేఫ్ ట్రావెల్ను ఆన్ చేసుకొంటే,వారు సురక్షితంగా గమ్యస్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు.ప్రతీ మహిళ,విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా శక్తి యాప్ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను,బస్టాండులు,రైల్వే స్టేషన్లు,ముఖ్యమైన కూడళ్లు,కళాశాలలు సందర్శించి,మహిళలకు,విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు.ప్రతి బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు.మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు,యాప్ పనితీరు పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తాయని ఎస్పీ తెలిపారు.

వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా తాటిపూడి రాము నియామకం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : వైసిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా కోడిగుడ్లపాడుకు చెందిన తాటిపూడి రామును నియమించారు. ఆయన నియామకం పట్ల మండల వైసీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాటిపూడి రాము మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో పదవిని అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేస్తానన్నారు.

రేపు చీరాలలో జాబ్ మేళా

– నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – చీరాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం జవహర్ నాలెడ్జ్ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 20 తేదీన వైప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,చీరాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలిపారు.ఈ జాబ్ మేళాకు,స్టార్ యూనియన్ డైయిచి,హెటిరో డ్రగ్స్,డాక్టస్ బిజినెస్ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు హాజరవుతున్నాయనీ 100కిపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు.జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు పదివేలు నుంచి ఇరవై వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు.ఈ జాబ్ మేళాకు ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, బిఎస్సి, ఎంఎస్సి (కెమిస్ట్రీ), ఎంబిఏ, పిజి వరకు చదువుకున్న,18–30 సం.ల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్,ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.జాబ్ మేళాలో పాల్గొనే వారు చరవాణి 7981443777,అభ్యర్థులు https://naipunyam.ap.gov.in వెబ్ పోర్టల్లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలకు టోల్ ఫ్రీ నంబర్:9988853335ను సంప్రదించాలన్నారు.